క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

నాగోలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాగోలు యునిట్ జనరల్ బాడీ సమావేశం బుధవారం నాగోల్ కోపరేటివ్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బీవీ ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏ. అశోక్‌కుమార్ రావు, ఫైనాన్స్ సెక్రటరీ వి. అశోక్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం. నరసింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా వీ. ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మహిళ విభాగం శ్రీలేఖ, జాయింట్ సెక్రటరీగా జనార్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లాలయ్య గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీగా మహేశ్వరి దేవి నియమితులయ్యారు.

కృతజ్ఞతలు



అధికారులను సన్మానిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారని జీహెచ్‌ఎంపీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు.వినాయక నిమజ్జన కార్యక్రమం సజావుగా నిర్వహించినందుకు బుధవారందాయన ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్‌ను కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్. ప్రవీణ్ రెడ్డి, గణేష్, రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జ్యోతి



జ్యోతి

చంపాపేట: రంగారెడ్డి జిల్లాస్థాయి 2025 ఉత్తమ ఉపాధ్యాయురాలిగా చంపాపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన బి. జ్యోతి ఎంపకయ్యారు. బుధవారం ఆమెను జిల్లా కలెక్టరేట్‌లో సన్మానించి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ ఎంఈఓ వాసునాయక్, మండల పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, సభ్యులు వినయ్‌కుమార్, ఉపాధ్యాయులు ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు.


బీఆర్‌ఎస్ విజయం ఖాయం



ఆజం అలీ

చాదర్‌ఘాట్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గులాబీ విజయం ఖాయమని గ్రేటర్ హైదరాబాద్ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఆజం అలీ అన్నారు. బుధవారం అజంపురాలో పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి మైనారిటీలకు కోఆర్డినేటర్‌గా పార్టీ ప్రచార బాధ్యతలు అప్పగించిందని బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని మైనారిటీ సోదరులకు వివరిస్తున్నామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మైనారిటీలకు అందించిన పథకాలు మరవలేనివన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి ఈ ఉప ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధ్వంసకర పనులను ప్రజలకు వివరిస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న లక్షా నలభై వేల మైనారిటీ ఓటర్లంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు.

పదోన్నతి



మలక్‌పేట: గవర్నమెంట్ సెంట్రల్ ప్రెస్‌లో విధులు నిర్వహిస్తున్న తుమ్మల శివకుమార్ కంప్యూటర్ విభాగంలో జూనియర్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా అక్బర్‌బాగ్‌లో ప్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగులు ఆయన్ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, సుధాకర్, బి. రాజు, సహదేవ్ కుమార్, జయప్రకాశ్, రూపేష్‌కుమార్, బాలకృష్ణ, డి. శివకుమార్, శివానంద్, మధు, ధనరాజ్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

చంపాపేట: ఆలయ ప్రతిష్ట దెబ్బతీసేందుకే కొందరు కుట్రపూరితంగా భక్తులకు కుళ్లిన పులిహోర ప్రసాదాన్ని అందచేస్తున్నారని కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ ఆలయ ప్రసాదాల వంటగది ఇన్‌చార్జి రమాదేవి పేర్కొన్నారు. ఆలయ వంటగదిని నిత్యం ప్రసాదాల తయారీకి ముందే శుభ్రం చేస్తామని ఏరోజు ప్రసాదాలు ఆరోజే భక్తులకు అందజేస్తామన్నారు. ఇంత వరకు బాధిత భక్తుడు కుళ్లిన పులిహోర ప్రసాదంతో పాటు కార్యాలయంలో ఫిర్యాదు చేసిన దాఖలాలు లేవని భక్తులు అవాస్తవాలను నమ్మొద్దని ఆమె కోరారు.



హస్తినాపురం జిల్లాపరిషత్‌రోడ్డులో ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



నాగోలు చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సామ రంగారెడ్డి

ఐలమ్మ పోరాటం.. స్ఫూర్తిదాయకం

భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఆమె చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఐలమ్మ ఆశయాలను సాకారం చేయడమే ఆమెకిచ్చే నిజమైన నివాళి అన్నారు.

ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



చింతలకుంటలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోహన్‌నగర్ చౌరస్తాలో..



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు



ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్మిక సంఘాల జేఏసీ అధ్యక్షుడు అనంతయ్య



ఆర్‌కేపురం చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఆర్‌కేపురంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కేఎల్‌ఆర్, దేప భాస్కర్‌రెడ్డి

జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతాం



నూతన కమిటీ సభ్యులు

నాగోలు: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.సైదులు, రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్ స్పష్టం చేశారు. బుధవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి సంఘం అహర్నిశలు కృషి చేస్తోందని జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. గుర్తింపు కార్డుల జారీని సులభతరం చేయడం జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం, ఆకస్మిక ప్రమాదాల బారిన పడ్డ జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, నిరుపేద జర్నలిస్టుల కోసం గృహ వసతి, పెన్షన్ పథకాలు అమలు చేయడం విధి నిర్వహణలో జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టబద్ధ రక్షణ కల్పించడం లాంటి జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రుద్రాల శ్రీరాముల, ప్రధాన కార్యదర్శిగా భగవంతురావు, కోశాధికారిగా ఎస్ పర్వతాలు, ఉపాధ్యక్షులుగా రావుల నాగరాజు, రషీద్, డి. మహేష్, సహాయ కార్యదర్శులు వెంకట్ రాములు, సుంకోజు నరసింహ చారి, శ్రీనివాస్ నేత, అడ్వైజర్ కిరణ్, జిల్లా కమిటీ సభ్యులుగా సానెం శ్రీనివాస్ గౌడ్, పైల అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పొట్లపల్లి అశోక్ గౌడ్‌ను ఎన్నుకున్నారు.

బాలిక హత్య కేసు నిందితుడిని విచారించిన పోలీసులు

సైదాబాద్: నగరంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి బాలిక హత్య కేసులో మైనర్ నిందితుడిని పోలీసులు సైదాబాద్‌లోని జువైనల్ హోంలో విచారించారు. కూకట్‌పల్లిలో బాలిక సహస్ర హత్య కేసులో నిందితుడైన బాలుడిని సైదాబాద్ జువైనల్ హోంకి తరలించారు. అతడిని పోలీసుల కస్టడీకి కోర్టు అనుమతి ఇవ్వడంతో జువైనల్‌హోంకి ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు బాలుడి తల్లి సమక్షంలో విచారించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ట్రంక్ లైన్ల పనులను పరిష్కరించాలని కోరారు.బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ నుంచి హరిహరపురం కాలనీ వరకు గుర్రంగూడ అటవీశాఖ మీదుగా డ్రైనేజీ పైప్‌లైన్ పనులను అటవీశాఖ అధికారులు నిలిపి వేశారని వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు.వినతి ఇచ్చిన వారిలో అరవింద్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, ముత్యంరావు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



రహదారి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి సూచించారు. బుధవారం కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి సరస్వతీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న సీసీ రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.అభివృద్ధి పనులను సంబంధిత శాఖకు చెందిన అధికారులు తరచూ పర్యవేక్షిస్తుండాలని అన్నారు. కాలనీవాసులు సైతం పనులు పరిశీలిస్తూ ఏమైనా అవకతవకలు చోటు చేసుకుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ శిరీష, బీజేపీ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, సరస్వతీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.ప్రభాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

పోరాటాలతోనే బీసీలకు రాజ్యాధికారం



ఆత్మీయ సమ్మేళనంలో బీసీ సంఘాల నేతలతో కృష్ణయ్య

మన్సూరాబాద్: బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాటాలు చేస్తే రాజ్యాధికారం సిద్ధిస్తుందని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అయితగోని రాఘవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ ఎంఈ రెడ్డి గార్డెన్స్‌లో బుధవారం బీసీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం కోసం జరిగే పోరాటాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుతున్న వారి ప్రయత్నాలు నెరవేరటం లేదన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేశామని గుర్తుచేశారు. బీసీలకు రావాల్సిన వాటాలపై జాతీయ స్థాయిలో పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలూరి రామకృష్ణయ్య, పాలూరి లక్ష్మి, పల్లె రవికుమార్, గుజ్జ సత్యం, డాక్టర్ కాసోజు విద్యారాణి, కుమార్ గౌక్కె, వేములకొండల్, శేఖర్‌గౌడ్, అంజయ్య, చంద్రపాల్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజెన్స్‌కు శాస్త్రీయ సంగీత పోటీలు

సైదాబాద్: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సిటిజెన్స్ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర భక్త సమాజం ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్‌కు శాస్త్రీయ సంగీత పోటీలను నిర్వహిస్తున్నామని ప్రతినిధులు ఎ.శేషగిరిరావు, ఎస్.ప్రసాదరావు తెలిపారు. బుధవారం ఐఎస్‌సదన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 1న ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వర భక్త సమాజం ప్రాంగణంలో పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాల విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 60 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులందరూ పాల్గొనవచ్చని ఆసక్తి ఉన్న వారు ఈనెల 20 లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9396205457, 7702009403 నంబర్‌లను సంప్రదించాలని కోరారు.

సమాజ సేవతోనే పార్టీ బలోపేతం

నాగోలు: సమాజానికి సేవ చేయడంతోనే పార్టీ బలోపేతం అవుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం నాగోలు హోటల్ స్వాగత్ గ్రాండ్‌లో నిర్వహించిన బీజేపీ సేవా పక్షం జిల్లా కార్యశాల కార్యక్రమం వీరేందర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే సేవా పక్షం కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సేవా పక్షం ద్వారా సమాజంలోని బలహీనవర్గాలకు సేవ చేయడం పార్టీ ఆవిష్కరించిన సంకల్పాన్ని ప్రతి కార్యకర్త గ్రామస్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలన్నారు. రంగారెడ్డి, యశ్పాల్ గౌడ్, భాస్కర్, మహిపాల్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, నవజీవన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని సమస్యన్నీ పరిష్కరంచి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సర్కిల్ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి డివిజన్ పరిధిలోని మాధవనగనగర్ కాలనీలో రూ. 80 లక్షలతో ప్రారంభించిన సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ సురేష్, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు హన్మంతరెడ్డి, బెనర్జీ, మోహన్‌రెడ్డి, అనసూయ, హనుమంత్, విజయసేనారెడ్డి, మణిపాల్‌రెడ్డి, నాయకులు సుంకరి రమేష్‌గౌడ్, దశరదగౌడ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

పార్కుల పరిశీలన

సైదాబాద్: పార్కుల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆమె జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని బీబ్లాక్ క్వార్టర్స్‌లోని రెండు పార్కులను పరిశీలించారు. అక్కడి పార్కుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

స్ట్రామ్ వాటర్‌లైన్ పనులు ప్రారంభం

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ పటేల్‌నగర్ కాలనీలో రూ. 37 లక్షల వ్యయంతో చేపట్టబోయే స్ట్రామ్‌వాటర్ పైపులైను పనులను బుధవారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. వర్షం వస్తే వరదనీరు కాలనీ రహదారులపై పారి ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతో 168 మీటర్ల పొడవైన 600 ఎంఎం పైపులైన్లతో నూతన పైపులైను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, ఎస్‌పీసీ ఇంజనీర్ పూజిత, కాలనీవాసులు సుబ్బారావు, సునీల్, కరీం, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఉల్లికి గిట్టుబాటు ధర కల్పిస్తాం



ఉల్లి మార్కెట్‌ను పరిశీలిస్తున్న రవికుమార్, నర్సింహారెడ్డి

చాదర్‌ఘాట్: ఉల్లికి గిట్టుబాటు ధర వచ్చేలా అధికారులు కృషి చేయాలని అడిషనల డైరెక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మలక్‌పేటలోని వ్యవసాయ మార్కెట్‌లోని ఉల్లి మార్కెట్‌ను ఎస్‌జీఎస్ నర్సింహారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉల్లి సీజన్ నేపథ్యంలో రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా అధికారులు కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రైతులకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్‌-3 సెక్రటరీ పుష్ప, పవన్ పాల్గొన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి



ప్రిన్సిపాల్‌తో సమావేశమైన ప్రతినిధులు

సైదాబాద్: ప్రభుత్వ గురుకుల పాఠశాల హాస్టళ్లలో ఉండే విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక సైదాబాద్ మండల కన్వీనర్ షేక్ మహమూద్ అన్నారు. చంపాపేటలోని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఇటీవల ఒక బాలుడు అనుమానాస్పద స్థితిలో మరణించాడు. దాంతో ఆయన వేదిక ప్రతినిధులతో కలిసి బుధవారం పాఠశాలను సందర్శించి అక్కడి బాలలకు ధైర్యం చెప్పారు. అనంతరం వేదిక ప్రతినిధులు స్కూల్ ప్రిన్సిపాల్‌తో సమావేశమై బాలుడి మృతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వేణు, లక్ష్మీనారాయణ, కృష్ణ గౌడ్, అలివేలు, సాయిలక్ష్మి, సంతోషి, షమీమ్ పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు, స్టౌల పంపిణీ



సిలిండర్లు, స్టౌలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చాదర్‌ఘాట్: పేదలు వంట చెరకు కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఎంఐఎం పార్టీ పేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, స్టౌలను పంపిణీ చేస్తుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. బుధవారం పాత మలక్‌పేట డివిజన్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద గల సాలార్ యే మిల్లత్ కమ్యూనిటీ హాల్లో డివిజన్ అధ్యక్షుడు షఫీతో కలిసి పేదలకు గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సౌకర్యార్థం సిలిండర్లు, స్టవ్‌లు అందజేశామన్నారు. ఎంఐఎం పేదల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. సాలార్ యే పక్వాన్ స్కీమ్ పేదలకు వరం లాంటిదన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం



జెడ్సీతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: ప్రజల సమకారంతో డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి ఆగమయ్యనగర్ కాలనీలో జరుగుతున్న భూగర్భ వరదనీటి కాలువ పనులతో స్థానికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్‌ను కలిసి వివరించారు. రూ.1.23 కోట్ల పనులు టెండర్ అయ్యాయని వెంటనే పనులను ప్రారంభించేలా కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించాలని కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ టెండరైన పనులను వెంటనే చేపట్టేలా చర్యలు చేపడుతానని, ఆగమయ్యనగర్ కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టనున్నట్లు తెలిపారన్నారు.